## టెన్త్ విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేత



కొడంగల్, జనవరి 29: మండల పరిధిలోని ఉర్దూ మీడియంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు హైదరాబాద్‌లోని బహద్దూర్‌పుర ఎంఐఎం ఎమ్మెల్యే ముబీన్ ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. బుధవారం స్థానిక ఎంఐఎం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గుల్షన్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ ఖాదర్‌తో కలసి ఎమ్మెల్యే స్టడీమెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మెటిరియల్‌ను అంజేస్తున్నామని, స్టడీమెటిరియల్‌ను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యలో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు షేక్ రుమాన్, ఎండీ సర్తజ్ హుస్సేన్, ఎండీ సౌఫన్, ఎండీ ముర్తజా, షేక్ అహ్మద్, ఎండీ ఖాలిద్, ఎండీ దానిష్, ఎండీ రహెమాన్, ఎండీ సమీర్, షేక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

పరిగి, జనవరి 29: 2025 జనవరి ఒక టవ తేదీ వరకు కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు డీఎస్ లక్ష్మీ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం లేదా డిజిట్ సంతకం అయినప్పటికీ జిరాక్స్ కాపీ, ఆధా ర్‌కార్డు జిరాక్స్, బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్, దరఖాస్తు ఫారం పూర్తి చేసి క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారికి అందజే యా లని సూచించారు. గతంలో పెట్టుబడి సహా యం వచ్చిన వారు బ్యాంకు ఖాతా నెం బర్లు మార్పులు ఉంటే దరఖాస్తు ఫారాలు నింపి ఏఈవోలకు ఇవ్వాలాన్నరు. గతంలో రైతుబంధు పొం దిన రైతులు మళ్లీ దర ఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఈనెల 31వరకు దరఖాస్తులు అందజే యాలని ఏడీఏ కోరారు.

## క్యాలెండర్ల ఆవిష్కరణలు..



పరిగి, జనవరి 29: తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం పరిగి మండల శాఖ ఆధ్వర్యంలో 2025 సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం మండల విద్యాధికారి ఎం.గోపాల్ ఆవిష్కరించారు. పరిగిలోని జెడ్పీహెచ్‌ఎస్ నెం.1 ఆవరణలో టీజీయూఎస్ క్యాలెండర్‌ను ఎంఈవో ఆవిష్కరించి అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్‌ఎస్ నెం.2 ప్రధానోపాధ్యాయులు శంకర్, యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిమ్యానాయక్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి కమ్ల్యానాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాంచందర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు రఘు, హరిశ్చంద్ర తదితరులు పాల్గొన్నారు.



పరిగి, జనవరి 29 ః విశ్వకర్మ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్లను బుధవారం పరిగిలోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పాండురంగాచారి, జిల్లా కన్వీనర్ వెంకటచారి, నాయకులు శ్రీనివాస్ చారి, జగదీశ్వరచారి, రామాచారి, చందుచారి, మహదేవ్‌చారి, శేఖర్‌చారి పాల్గొన్నారు.



దోమ, జనవరి 29 : దోమ మండల కేం ద్రంలో రజక సంఘం సభ్యులతో కలిసి జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ బుధవారం నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెంకటయ్య,యువ నాయకులు భాను, కిష్టప్ప, వెంకటేశ్ పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా...



బంట్వారం, జనవరి 29: కొన్ని రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి మేమున్నామని చిన్న నాటి మిత్రులు అండగా నిలుస్తున్నారు. మండల పరిధిలోని మంగ్రాస్‌పల్లి గ్రామానికి చెందిన అంజిలయ్య ఆకస్మికంగా మృతి చెందాడు. ఈ నేపథ్యంలో బుధవారం అంజిలయ్య 10వ క్లాస్ మేట్స్ 2009 బ్యాచ్‌కు చెందిన సుధాకర్, ప్రవీణ్‌కుమార్ నజీమ్, నరేందర్, రఫియోద్దీన్, శేఖర్‌లు రూ 13వేల ఆర్థిక సాయం చేశారు. స్థానికపోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబల్ సైతం తన వంతు ఆర్థిక సాయం చేశారు.

## కేసీఆర్ కప్ 2025 బ్రోచర్ ఆవిష్కరణ



*ఓయూలో కేసీఆర్ కప్ 2025 బ్రోచర్‌ను విడుదల చేస్తున్న విద్యార్థి నాయకులు*

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 29: తెలంగాణ అభివృద్ధి ప్రదాత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కేసీఆర్ కప్ 2025 బ్రోచర్‌ను ఓయూ గెస్ట్‌హౌజ్‌లో విద్యార్థి నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సరైన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్‌కు రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నిర్వాహకుడు కొంపెల్లి నరేశ్ మాట్లాడుతూ ఈ ఏడాది సైతం కేసీఆర్ జన్మదినమైన ఫిబ్రవరి 17న కేసీఆర్ కప్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన జట్టుకు రూ.30,000 నగదు బహుమతితో పాటు ట్రోఫీ, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10,000 నగదు బహుమతి అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ నాయకులు కోతి విజయ్, నవీన్‌గౌడ్, మంతెన మధు, పవన్‌కుమార్, అర్జున్, రాజేశ్, సందీప్, భరత్, సురేశ్, మల్లేశ్, పృథ్వీ, బస్వరాజ్, యశ్వంత్, దామోదర్, ప్రభాకర్, మహేశ్, సురేందర్, ప్రశాంత్, కమలాకర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూముల్లో సాగు చేస్తే కఠిన చర్యలు





*రాస్నంలో అటవీ భూముల్లోకి వెళ్లడానికి ఏర్పాటు చేసుకున్న రోడ్డు . రోడ్డు మార్గంలో ఎవరూ వెళ్లకుండా ఏర్పాటు చేసిన కందకం*

యాలాల, జనవరి 29: అటవీ భూముల్లో అక్రమంగా సాగు చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపనున్నామని ధారూర్ రేంజ్ ఆఫీసర్ రాజేందర్ హెచ్చరించారు. బుధవారం యాలాల మండల పరిధిలోని రాస్నం గ్రామ శివారు ప్రాంతంలో సదానందరెడ్డి మరికొంత మంది అటవీ భూముల్లో చెట్లను తొలగించి, హద్దు రాళ్లను తీసివేసి సాగు చేయడమే కాకుండా రోడ్డును ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కనకరాజుతో కలసి అక్రమంగా రోడ్డు వేసుకున్నట్లు గుర్తించామన్నారు.
జేసీబీ సాయంతో రోడ్డు మధలో పెద్ద కందకాన్ని తవ్వించారు. అక్రమ సాగు, అక్రమ రోడ్డు నిర్మాణానికి సహ కరించిన వారిని గుర్తించి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అడవి జంతువుల ఆవాసానికి ఎవరు భంగం కలిగించినా ఊరుకొనే ప్రసక్తే లేదన్నారు. అడవులను రక్షించు కోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమన్నారు. అడవులు నశించిపోతే అడవి జంతువులకు ఆవాసాలు కరువై సమీప గ్రామాల్లోకి వచ్చే ఆస్కారం ఉందన్నారు. ఆ విధంగా వచ్చిన అడవీ జంతువుల వల్ల ప్రజలకు ప్రాణహాని కలిగే అవకాశం ఉందన్నారు. అటవీ చట్టాలను ఎవరు అతి క్రమించినా తమ దృష్టికి వస్తే వెంటనే 8639662198 సమాచారం అందించాలన్నారు.

## పది విద్యార్థులకు అల్పాహారం పంపిణీ



దోమ జనవరి 29: మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామ యువకులు అల్పాహారం అందించి సేవా భావాన్ని చాటుకున్నారు. పరీక్షలు పూర్తి అయ్యే వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులకు అల్పాహారం అందిస్తామని గ్రామ యువకులు ముందుకు రావడం అభినందనీయమని ఎంఈవో వెంకట్ అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నరేందర్, అల్పాహారం అందిస్తున్న యువకులు బాలరాజు, రాములు, అంతిరెడ్డి, రమేశ్‌కుమార్, భీమయ్య, ఇంతియాజ్, భాస్కర్, రమేశ్ ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



కులకచర్ల, జనవరి 29 : చౌడాపూర్ మండల పరిధిలోని మక్తవెంకటాపూర్ గ్రామంలో చిన్న బాయికి రూ.18500, విస్లావత్ లక్ష్మణ్‌కు రూ.10500 సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకాగా బుధవారం ఆ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్‌కుమార్ అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేశ్‌రెడ్డి, నాయకులు వెంకట్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీల్యానాయక్, లాలు, బాల్‌రాజు, సూర్యానాయక్, గుండ్యానాయక్, అనిల్, గోగ్యనాయక్, కిషన్‌నాయక్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం విజయవంతం..



*ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న హైదరాబాద్ వైద్యులు, అధికారులు, కళాశాల సిబ్బంది*

కులకచర్ల, జనవరి 29 : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర కళాశాలలో బుధ వారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన వివిధ ఆస్పత్రుల వైద్యులు పాల్గొని పలువురుకి వైద్య పరీక్షలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కామేశ్వరి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించగా మండల విద్యాధికారి అబీబ్‌హైమద్, వైద్యాధికారి డాక్టర్ వాజిహుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విరించి కార్డియాలజిస్ట్, కామేశ్వరి గైనకాలజిస్ట్, డాక్టర్ అపర్ణ హాజరై వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు వైద్యులను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దొంగతనాలు, గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్టు

### రూ.9.56లక్షల సొత్తు స్వాధీనం

సిటీబ్యూరో, జనవరి 29(నమస్తే తెలంగాణ): దొంగతనాలు, డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను కీసర, మల్కాజిగిరి సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేసి రూ.9.56 లక్షల విలువైన సొత్తును రికవరీ చేశారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు కథనం ప్రకారం.. డీజే ఆపరేటర్‌గా పనిచేస్తున్న రాంపల్లి గ్రామానికి చెందిన చెరుకుపల్లి శ్రీకాంత్, సురారం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ బేగరి వేణుకుమార్, మొబైల్ దుకాణం నిర్వహించే ఘట్‌కేసర్‌కు చెందిన చంద్రగిరి సంపత్, ర్యాపిడో రైడర్‌గా పనిచేస్తున్న బాలానగర్‌కు చెందిన పాడ్యి భరత్, సెంట్రింగ్ వర్క్ నిర్వహించే అబ్దుల్ రహీం, వ్యాపారం నిర్వహించే అడ్డాల కల్యాణ్‌కుమార్ ఓ ముఠాగా ఏర్పడ్డారు. ఈ ముఠా దొంగతనాలు చేయడంతోపాటు గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నది. కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి స్మగ్లింగ్‌తో పాటు దొంగతనాలు కూడా జరిగాయి. ఇదిలా ఉండగా.. మల్కాజిగిరి సీసీఎస్ పోలీసులు, కీసర పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు జరుపుతుండగా.. ఈ ముఠా బుధవారం పట్టుబడింది. నిందితులను అరెస్ట్ చేసి విచారించడంతో దొంగతనం కేసులు వెలుగులోకి వచ్చాయి.వారివద్ద నుంచి 100 గ్రాముల బంగారం, 264 గ్రాముల వెండి ఆభరణాలతోపాటు రూ. లక్ష నగదు లభించింది. నిందితుల ఇంట్లో 1.25 కిలో గంజాయి కూడా లభ్యమైంది.


## రక్షణ కవచంలా ఎస్టీఎఫ్ సేవలు

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): ఎక్సైజ్‌శాఖలో నేరాల నియంత్రణకు ఎక్సైజ్ స్టేట్ టాస్క్‌ఫోర్స్ (ఎస్టీఎఫ్) సేవలు రక్షణ కవచంగా నిలుస్తున్నాయని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఆయన ఎస్టీఎఫ్‌లో ఉత్తమ పనితీరు కనబర్చిన వారికి ప్రశంసాపత్రాలతోపాటు అవార్డులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నాలుగు ఎస్టీఎఫ్ బృందాలు ఉన్నాయని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 80 మందికి పైగా సిబ్బంది పనితీరుతో ఏడాదిలో 587 కేసులు నమోదు చేశామని తెలిపారు. నాలుగు ఎస్టీఎఫ్ టీమ్‌లు నిరుడు 1,123 కేజీల గంజాయి, 12 కేజీల యాష్ ఆయిల్, 12 గ్రాముల కొకైన్, 259 గ్రాముల ఎండీఎం డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. 1,175 లీటర్ల నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ మద్యం, 36 లీటర్ల దేశీ దారు, 869 కేజీల క్లోరో హైడ్రేడ్, 678 లీటర్ల కల్తీ మద్యం స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు. 153 వాహనాలను కూడా సీజ్ చేసినట్టు ఆయన వెల్లడించారు.

## వ్యక్తి అదృశ్యం ..

పెద్దేముల్, జనవరి 29 : పెద్దేముల్ మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో నరేశ్ (28) అనే వ్యక్తి అదృశ్యమయ్యాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నాగులపల్లి గ్రామానికి చెందిన నరేశ్ ఒక ప్రైవేట్ సంస్థలో కలెక్షన్ బాయ్‌లా పని చేస్తుండే వాడు. రోజు మాదిరిగానే ఆఫీస్‌కు మీటింగ్ ఉందని చెప్పి వెళ్లి పోయాడు. అదే రోజు వాళ్ల ఆఫీస్ మేనేజర్ ఇంటికి వచ్చిన నరేష్ ఉన్నాడా అని అడిగి, ఆఫీస్ డబ్బులు రూ. 10వేలు కట్టకుండా వాడుకున్నాడని తెలిపాడు. తన కొడుకు బయటకు వెళ్లేటప్పుడు తెలుపు రంగు చెక్స్ చొక్కా, నల్ల ప్యాంటు ధరించి వెళ్లాడు. తన కొడుకు ఎక్కడ ఉన్నాడో ఆచూకీ తెలుపాలని నరేశ్ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

## ఇసుక క్వారీల్లో అక్రమాలను అరికట్టండి



*టీజీఎండీసీ కార్పొరేషన్ ఎండీకి వినతిపత్రం సమర్పిస్తున్న తెలంగాణ ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు*

మన్సూరాబాద్, జనవరి 29: ఇసుక క్వారీల్లో జరుగుతున్న అక్రమ వసూళ్లను అరికట్టాలని కోరుతూ బుధవారం తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీకి తెలంగాణ ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీజీఎండీసీ అధికారికంగా లోడింగ్ నిర్వహిస్తున్న ఇసుక క్వారీల్లో కాంట్రాక్టర్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పేర్కొన్నారు. లోడింగ్, ఎక్స్‌ట్రా బకెట్, జేసీబీ, పార్కింగ్ పేరుతో మొత్తం రూ.10 వేలు అక్రమంగా వసూలు చేస్తూ లారీ యజమానులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అక్రమాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని లారీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుర్వి యాదయ్య, నర్రి వెంకన్నకురుమ, ఎస్.రాజు గౌడ్, కె.శేఖర్‌రెడ్డి, నర్రి లింగయ్య, బి.భగవంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి భార్యను బెదిరించి.. బంగారు గాజుల అపహరణ



*పోలీసుల అదుపులో నిందితుడు*

మాదాపూర్, జనవరి 29: విలాసవంతమైన జీవనానికి అలవాటుపడి సులభంగా డబ్బు సంపాదించాలన్న ఆలోచనతో దొంగతనాలకు అలవాటుపడ్డాడు ఓ ఐటీ ఉద్యోగి. ఈ నేపథ్యంలో ముసుగుతో స్నేహితుడి భార్యను కత్తితో బెదిరించి ఆమె వద్ద నుంచి రెండు బంగారు గాజులను అపహరించాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేయగా.. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో నిందితున్ని అరెస్ట్ చేశారు. మాదాపూర్ క్రైం ఇన్‌స్పెక్టర్ విజయ్ నాయక్ తెలిపిన ప్రకారం.. కడప జిల్లాకు చెందిన కాళహస్పి హరికృష్ణ (35) బీటెక్ పూర్తి చేసి ఉద్యోగం నిమిత్తం గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈనెల 25వ తేదీన ఉదయం 11:15 గంటల సమయంలో మాదాపూర్ చందానాయక్ తండాలోని రోడ్డు నం.34లోని దేవి హోమ్స్‌లో తన కంపెనీలో పనిచేస్తున్న సహోద్యోగి మణికంఠ నివాసం ఉంటున్నాడు. మణికంఠ ఇంట్లోలేని సమయంలో ముసుగు వేసుకొని ఇంట్లోకి దొంగతనానికి వెళ్లాడు. మణికంఠ ఇంట్లో అతడి భార్య, 18 నెలల కుమార్తె ఉండగా.. అతడి భార్యని కత్తితో బెదిరించడంతోపాటు మెను గాయపరిచి రెండు బంగారు గాజులను అపహరించి వెళ్లాడు. దీంతో మణికంఠ మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు దర్యాప్తు చేయగా దొంగతనానికి పాల్పడిన హరికృష్ణను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా నేరం చేసినట్లు అంగీకరించాడు. దీంతో అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద నుంచి 20 గ్రాముల రెండు బంగారు గాజులు, హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ ద్విచక్ర వాహనం(టీజి 08 3585), కత్తి 1, ఐక్యూ స్మార్ట్ ఫోన్ 1లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.60వేల వరకు ఉంటుందని చెప్పారు. ఇదిలా ఉండగా.. హరికృష్ణ భార్యతో విబేధాలు కావడంతో విడాకులు తీసుకున్నాడని, విలాసవంతమైన జీవనానికి అలవాటుపడి డబ్బులు సరిపోక దొంగతనాలు, దోపిడీలకు పాల్పపడినట్లుగా పోలీసులు తెలిపారు.



## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

దోమ, జనవరి 29 : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పరిగి ఎక్సైజ్ సీఐ నీరజాదేవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలైన వారి గురించి.. వారి కుటుంబాలకు జరిగిన అనర్థాలను విద్యార్థులకు వివరించారు. ఎక్కడైని గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



బషీరాబాద్, జనవరి 29: వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని బషీరాబాద్ ఎస్సై శంకర్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని గొట్టిగఖుర్ధు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించే ఉద్దేశంతో అవగాహన చేపట్టినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. సీటు బెల్ట్ తప్పనిసరి ధరించాలని ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి..



నవాబుపేట, జనవరి 29 : జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుంచి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ర్యాలీలో పోలీసు సిబ్బంది, పలు గ్రామాలకు చెందిన ద్విచక్ర వాహనాదారులు ఉన్నారు.

## 'వెయ్యి గొంతులు, లక్షడప్పులు' జయప్రదం చేయాలి

కులకచర్ల, జనవరి 29 : ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్షడప్పులు, వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘాల మండల ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు ప్రతి మాదిగ బిడ్డ డప్పులు చంకకు వేసుకొని హైదరాబాద్‌కు రావాలన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని 30 సంవత్సరనాల నుంచి మందకృష్ణ మాదిగ నిరంతరం పోరాటం చేశారన్నారు. ఫలితంగా సుప్రీంకోర్టు రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేసుకోవచ్చునని తీర్పు ఇచ్చిందన్నారు. దీనికి గాను రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని డిమాండు చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

## గంజాయి తాగుతున్న ముగ్గురి అరెస్టు

బంజారాహిల్స్, జనవరి 29: బంజారాహిల్స్ రోడ్ నం. 1లోని తాజ్ బంజారా చెరువు పక్కన హనుమాన్ ఆలయం వెనకాల నిర్మానుష్య ప్రాంతంలో కొంత మంది వ్యక్తులు గంజాయి సేవిస్తున్నట్లు ఫిర్యాదులు అందుకున్న పోలీసులు మంగళవారం అర్ధరాత్రి ఆకస్మాత్తుగా చుట్టిముట్టి ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు. వారందరూ గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు వారివద్ద నుంచి 5 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సేవిస్తూ పట్టుబడిన వ్యక్తులను బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రేమ్‌కుమార్(22), సోనుకుమార్(22), కుశాల్‌సింగ్(18)లు గా గుర్తించారు. వీరిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**PUBLIC NOTICE**

General Public are hereby informed that my client SHABADA BALASWAMY, S/o. SHABADA RAMULU, Residing at H.No.11-13-116/9/A, Margadarshi Colony, Road No.4, Opposite Subhan Jali Appartment, Saroornagar Village and Mandal, Ranga Reddy District, 500035, Telangana State, is intending to purchase the Part and Parcel of land marked as Plot No.426, in Survey Nos.238, 246/ఆ and 247/ఆ, admeasuring 311 Square yards or its equivalent to 260.02 Square meters, Situated at Turkayamjal Village, Abdullapurmet Revenue Mandal (formerly Hayathnagar Taluk),Ranga Reddy District, Under Turkayamjal Municipality (formerly Ragannaguda Gram Panchayat) and bounded by North : Road 25 Feet Wide, South : Plot No.437, East : Plot No.427, West : Plot No.425, From Uppala Apparao, Son Of Yellaiah, Residing at H.No.62-1-1, Flat No.304, G.K Towers, Near Ramalayam, Patamata Lanka, Vijayawada (Urban), Venkateswarapuram, Krishna District, 520010, Andhra Pradesh State, for a mutually agreed sale consideration. An Agreement of Sale was executed on 24th January 2025.

Any person(s) claiming any right, title, or interest in the above-mentioned property, or having objections to the transaction, are requested to contact the undersigned within 15 days from the publication of this notice, along with all relevant original documents. Failing this, my clients will proceed to complete the sale transaction, and no further objections will be entertained.

**KOTLA SUDHAKAR**
Advocate & Legal Advisor
H.No.7-3-23, Mallikarjuna Nagar, Bairamalguda Village, Saroornagar, Hydeabad-500079.
Mobile No.0-9390626508
Dated: 29-01-2025

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: R.R. DIST.: AT IBRAHIMPATAN**
**O.S.NO. 09 OF 2025**

**BETWEEN:**
Tinglikar Puspabai & others ...Plaintiffs
AND
Ram Srinivas Reddy & others ...Defendants

It is to inform that the plaintiffs herein filed the above suit for declaration against all concerned on the file of the Hon'ble Prl. Senior Civil Judge, R.R. Dist at Ibrhimpatan to declare themself as owners in respect of below mentioned schedule of property being the legal heirs of Late Tinglikar Bansilal.

Hence all concerned are hereby informed that any person/s, who are having any objections, claims in respect of the above said suit to appear before the Hon'ble Court on 24-02-2025 at 10.30 Am in person or through an Advocate with documentary evidence before the Hon'ble Prl Senior Civil Judge, R.R. Dist at Ibrhimpatan failing which the matter will be decided on merits.

**SCHEDULE OF PROPERTY**

All that part and parcel of the agricultural lands bearing Sy.No. 204/ఉ measuring Ac. 1-12 gts. (or its sub Sy.No. 204/ఉ/2/1 measuring Ac. 0-26 gts. & sub Sy.No. 204/ఉ/2/2 measuring Ac. 0-26 gts.) and Sy.No. 211/ఆ measuring Ac. 2-20 gts. (or its sub Sy.No. 211/ఆ/1 measuring Ac. 1-10 gts. & sub Sy.No. 211/ఆ/2 measuring Ac. 1-10 gts.), total admeasuring Ac. 3-32 gts. situated at Nedunoor Village, Kandukur Mandal, R.R.Dist., bounded by: North: Land of Venkat Narasimha Reddy, South: 16 Feet Road, East: Land of Solipeta Lahari, West: Land of Chanda Bhaskar.

(BY ORDER OF THE COURT)
**V. DHARMA RAJU, Advocate**
Plot No. 61, Road No. 4, Sri Srinivasapuram Colony, Vanastalipuram, Hyderabad,
**Mobile: 9553999909.**